స్కెచ్;

"ఉన్నపిల్లలే యిద్దరుగా!"

'మ జీ'

త్రైశ్చారిన దగ్గర్నించి విద్రసోతే ఫరకు వినిపించే విషయాల్లో ముఖ్యమయింది ఫామిలీ ప్లానింగ్. ఈ ఫామిలీ ప్లానింగ్‌ను దేశం అభివృద్ధి దృష్ట్యా మన ప్రభుత్వం పరిచయంచేసి ప్రచారం సాగిస్తుంది. "ఇద్దరులేక ముగ్గురు" చాలనసే నినాదం ఎక్కడ పడితే అక్కడ విని పిస్తూంది. పిల్లలు తక్కువగా వుంటే తల్లి ఆరోగ్యం బాగుంటుందని, తండ్రికిఆర్థిక సమస్యలు తక్కువవుతాయని సంతాననిరోధం ముఖ్య ఉద్దేశ్యం. ఉన్న ఇద్దరు పిల్లల్ని మంచిపౌరులుగా తీర్చిదిద్దాలని, మంచి చదువు, మంచి అలవాట్లు, మంచి ఆరోగ్యం తల్లి దండ్రులు పిల్లలకు ఇవ్వగలగాలని మన ప్రభుత్వం ఆశయం. కాని—

ట్రాజడి ఏమిటంటే స్త్రీలతో హాళ్లకు తెలియకుండానే దీనివల్ల ఒక నిరుత్సాహం ఏర్పడింది. పరిస్థితుల ప్రభావానికి లోబడి ఫామిలీ ప్లానింగ్ అవలంబించినా అప్పుడప్పుడూ పొర మనసులో "ఇక పిల్లలు పుట్టరు" గదా అన్న భావన కలుక్కుమంటూన్నవి. అంచేత ఆ మాతృప్రేమామృతం అంతా ఉన్న ఇద్దరి మీద కురిసేసి, వారినిసుద్దమొద్దాంతరాలుగా తయారు చేస్తున్నారు. ఇవ్వవలసిన పేచ్చు కంటె ఎక్కువ ఇస్తున్నారు. ఇలా అంటున్నందుకు సోదరీమణులు అన్యథా భావించరని నమ్ముతున్నాను.

ప్రతివనికీ లేచింది మొదలు "మాకు మాత్రం పదిమంది పిల్లలా ఏమన్నావా? ఉన్నది ఇద్దరేగా అంటూ దీర్ఘాలు తీస్తుంటారు కొందరు. సందర్భం లేకపోయినా ఉన్నది ఇద్దరేనని ఆడక్కుండానే చెప్పుకుంటారు కొందరు.

మాతోటికోడలికాపెకు ఇద్దరే పిల్లలు, ఇమ్మాయి అబ్బాయి. పొద్దున అయిదుగంటల మారిచినిమిది గంటలదాకా వాళ్లిద్దరికీ పిళ్లు పోసి, తలదువ్వి, బట్టలు వేయడానికి ఆవిడకు సరి పోతుంది. ఈ లోపల ఆవిడ ఏ పనీ చేయదు. మా అత్తగారెద్దేమో అంటే ఎందుకలా పరిస్తారూ? మాకేం పదిమంది పిల్లల్నారా? ఉన్న పిల్లలిద్దరికి పిళ్లుపోసి వచ్చే లోపల, పూర్లంటుకు పోయేటట్లు ఆరుస్తా దేం అంటూ తనేఆరవడం మొదలుపెడుతుంది. ఆ పిల్లకేది అలవాటు. ఈవిడకేదలవాటు. ఇది రోజూ జరిగే సంగతే! మాతోటికోడలికి రెండో పురిటికి బలహీనంగా వుందని ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించారు. అప్పటి నుంచీ ఆవిడ వాళ్లకు బట్టలు కుట్టించడం దగ్గర్నుంచి, చదువు విషయం వరకు "ఉన్న ఇద్దరేగా" అంటూ దీర్ఘాలు తీస్తూనే వుంటుంది.

నరే ఇక పనిఅమ్మాయి నెలకు పదిహేను రోజులు వాగాలు పెడ్తుంది. వచ్చిన రోజున్నా ఆలస్యంగా వస్తుంది. మా అత్తగారు ఏమే, ఏమిటీ కారణం అని అడిగితే— అది బుడి బుడి గ్రూసలు తీసుకుంటూ "పిల్లదికి బొరమొస్తు న్నాదమ్మా వానేటి పేరును" అని ముక్కు పీడలు ప్రారంభిస్తుంది. అన్నమాటా అదే ధోరణం వినేవరికి మా అత్తగారికి పూనకం వచ్చినంత పని అవుతుంది. ఆవిడ మరింతకేక లేస్తారు. పీ కొడుక్కి ఎప్పుడూ జ్వరమే, వెంకు ముప్పులు రోజులా రోగమేనంటూ." దాంతో అది ఎగిరి పడిపోతుంది. "ఏందమ్మోయ్! పెద్దమ్మగారు మాటలు జాగర్తగా రావీ, నాకేం పదిమంది ఉన్నారమ్మ కున్నావా ఏంది? ఆడి పూను పీకెందుకమ్మ? ఉన్నదే ఒక్కడు. వేనిట్టవేవత్తా. ఇట్టముంటే ఫేమిచ్చుకో వేతేవేదు" అంటుంది. హాత్తోస్మీ! అనుకున్నాన్నేను. దానికి ఇద్దరమ్మాయిల తర్వాత కొడుకు పుట్టాడు. అది డబ్బు కొద్దీ పదిమంది ఫామిలీ ప్లానింగ్ సెంటర్‌లో ఆపరేషన్ చేయించుకుంది. ఆ పిల్లదికి జ్వరంవస్తే దాని ప్రాణాలు పైకెగిరి పోతాయ్. నిజమే మరి! దాని బాధనెవరు తీసేయ గలరు!

మధ్యాహ్నం కాస్త తీరుబడయింది. బట్టలు కుట్టు కుందామా! అన్ని కూరుంటున్నాను. పక్కవాళ్లమ్మాయి పెద్దగా ఏడుస్తోంది. ఆ ఏడుపు వింటూఇంక పని చేయలేక పోయినాను. మేమంతా బయటికెళ్లి చూస్తే, ఆ పిల్లతండ్రి ఆఫీసు నుంచి బోజనానికి వచ్చినాయన పిల్లి పైకిలెక్కిపెట్టి న్నాడు. ఆ పిల్ల కేమయిందో, ఏమిటోనని మేం భయపడ్డాం. కాసేపయే సరికి "పిల్లకి పూలజడ వేయాలి. రమ్మంటూ" వాళ్లింటి నుంచి మా అత్తగారికి పిలుపొచ్చింది. ఆవిడకు ఇద్దరు మొగపిల్లలు, ఒక ఆడపిల్ల. తరువాత భర్త బలవంతాన ఆపరేషన్ చేయించాడు. అప్పట్నించి ఇంట్లో పని అంతా విధవాడబడుచు వంతు. ఆ పిల్లల్ని అతి గారంబం చేసి చెడగొట్టడం ఈవిడవంతు. ఇంతకీ ఆ పిల్ల ఏడుపుకు కారణం ఏమిటంటే ఆ పిల్లకు పూలజడ మనస లుందట. ఆఫీసునుంచి ఎండలో రావటం చేత "సాయంత్రం తెస్తాలేపూలు" అన్నాడుట భర్త. అంతే! పిల్లకేకాదు, ఆవిడ కూడా ఏడు పొచ్చినంత పన్నైంది. "నాకేం ఇంకా పుడతారా ఏమన్నానా? ఉన్న ఒక్క పిల్లకి ముద్దు ముచ్చటా తీర్చడానికూడా నోచుకోలేదు అని మొదలు పెట్టిందిట. ఆ మాటలు విని వెంటనే వెళ్లి పూలు తెచ్చి పడేశాడుట ఆ ఆయన. అతరువాతే భోజనం మరి!

మాకు తెలిసిన ఇంకో ఆవిడకి ముగ్గురు పిల్లలు. తరువాత ఆపరేషన్ చేయించుకుంది.

విధి వశాన ఒక పిల్లవాడు పోయాడు. పైవాడికి అతిగారాబం వేర్పేసింది. ఎప్పుడడిగితే అప్పుడు డబ్బు లిచ్చేయ్యడం. సినిమాలు షికార్లకు ఆ ఆరేళ్ల పిల్లాడు జత లేకుండా వెళ్లి రావడం. భయం కదా అంటే "వద్దెండి మీరు మరీనూ! ఉన్న ఒక్కణ్ణి ధైర్యంగా పెరిగేటట్టూ, చూడద్దూ అన్నీ తెలుసుకో తెలుసుకోవద్దూ" అంటుంది. నిజమేనిపోల్లో ఏ సినిమాఆడుతోంది, యాక్టర్లెవరెవరున్నారు, ఏ హోటల్లో ఏ టిఫిన్ బాగుంటుంది? అనేవి వాడికంటే బాగా మరెవరికీ తెలీదు.

మా బంధువుల్లో ఒకామె ఆపరేషన్ చేయించుకుంది. కడసారవు అమ్మాయికి ఆరేళ్లుంటాయి. ఆవిడ ఇంకా ఆ పిల్లకి పళ్లు తోముతుంది. ఎక్కడికేనా వెళితే ఎత్తుకు తీసుకెళుతుంది. ఆ పిల్లని" ఏమే నువ్వసలవ రాదా" అంటే "ఓ —నడవకేం వడుస్తాగా మా అమ్మకి ఇంకా పిల్లలు పుట్టరుగా అందుకని నేనే చంటి పిల్లనుట" అని ఆ చిన్నపిల్ల పెద్ద పలుకులు పలికి వాళ్లమ్మ దగ్గరకు తుర్రు మంది. ఇదా ప్రేమ! అనిపించింది నాకు.

మా ఎదురింటామె భర్త ఆమెకి ఫామిలీ ప్లానింగ్ బోధించేసరికి అయిదుగురి పుట్టారు. తరువాత ఆవిడ ఒప్పుకొని ఆపరేషన్ చేయించుకుంది. సామాన్య సంసారం. ఒక పిల్లాడిని ఎవరికో దత్తుకి ఇచ్చారు. తరువాత పసిపాప బబ్బుచేసి ఇద్దరు పిల్లలు పోయారు. ఈ మధ్య ఆవిడ మామగార్కి బబ్బుచేసి హాస్పిటల్లో ఉన్నారు. ఏదో పండగ, వినాయక చవితి కాబోలు వచ్చింది. మధ్యతరగతికుటుంబీకుడు కావటం వల్ల ఆ పండక్కి పిల్లకుబట్టలు కుట్టించలేక పోయినాడుట.

ఇహ ఇంటో ఈవిడ ఒకటే శోకాలు. పాటుగా మాయింటికి వచ్చి కళ్లనీళ్లకూడా పెట్టుకుంది. మాకేం పదిమంది పున్నారా— ఏమన్నానా? ఉన్నది ఇద్దరేగా! ఇకపుట్టేదీలేదు పెట్టేదీలేదు అంటూ మొదలు పెట్టింది. నేను హతాశు రాలినయాను. ఆవిడని ఎలా ఓదార్చలో కూడా తెలియలేదు.

కుటుంబ నియంత్రణతో దేశం బాగు పడటం ఏమోకాని, కొంతమందిపిల్లల్ని మహా గారాబంచేసి చెడగొడ్తున్నారు. ఇక పుట్టరుగదా అని ఉన్న పిల్లల్ని పాడుచేసకుం టారా? పుట్టవలసి—పుట్టని పిల్లల్నిగురించి తల్చుకుని వాళ్లనిచేయవలసిన గారాబం, పిళ్ళ నిచేయవలసిన గారాబం అంతా కలిపేసి ఉన్న వాళ్లనే పాడు చేస్తే నెత్తికెక్కి పండి కొట్టరూ?

ఉన్నది ఒక్కరయినా, ఇద్దరయినా వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దవలెనన్నదే కుటుంబ నియంత్రణ ఆశయం. ఈ ఆశయాన్ని కొందరు సోదరీమణులు మర్చి పోతున్నారని అంటున్నాను. అంతేకానికుటుంబనియంత్రణకు వ్యతిరేకంగా ఇదంతా వ్రాశానను కోకండి.

దేశం అభ్యున్నత పథకం వేపుకు నడవాలంటే, నేటి బాలలు రేపటి పౌరులు కావాలంటే చిన్న తనంనుంచే పిల్లలకు సత్ప్రవర్తన, పొదుపు, క్రమ శిక్షణ, స్వయం కృషినేర్పాలి.

అప్పుడే మన ప్రభుత్వ ఆశయం నెరవేరుతుంది. మన దేశం మూడు పువ్వులూ, ఆరు కాయలుగా వుర్రోగమిస్తుంది.

'రంగ మహల్'

(5 వ పేజీ తరువాయి)

అతడు ఆరాధించేవాడు. పువ్వులతోపెట్టి పూజించేవాడు. కిర్క్‌పాట్రిక్ వంటి అనురాగశాలిని, త్యాగశీలిని, ప్రేమమూర్తిని, విశ్వాసపాత్రుని, వివేకవంతుని పతిగా బడసిన శ్రీరున్నీసాబీగం మహాదృష్టవంతురాలిగా పేరుకెక్కింది.

'రెసిడెన్సీ' ప్రధాన భవనానికి దక్షిణ దిగ్భాగములో "రంగమహల్" పేర మరొక భవంతి ఉన్నది. శ్రీరున్నీసా, కిర్క్‌పాట్రిక్‌ల వివాహానంతరము అచ్చ నివసించుటకు గాను ఈ భవంతి నిర్మింపబడింది.

ఎన్నో హంగులతో, రంగులతో "రంగమహల్" అందంగా, ఆకర్షణీయంగా రూపొందించబడింది. రమణీయమైన ఉద్యానవనములతో రంగులీనే 'రంగమహల్' శ్రీరున్నీసా కిర్క్‌పాట్రిక్‌ల ప్రేమ, శృంగారగాథను స్మరింపజేసే రమణీయ సౌధము. శ్రీరున్నీసాబేగమ్ యొక్క ఆద్వితీయ సౌందర్యమునకు ఉపమానముగా ఉజ్వలించే "రంగ మహల్" ను ప్రతిఒక్కరు దర్శించి నంతో పించవలసినదే గాని వర్ణింప నవలికాదు.

శ్రీరున్నీసా, కిర్క్‌పాట్రిక్‌ల రమణీయ ప్రేమ జీవితము రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక, మత ఆచారబద్ధమైన పలువత్తిడులకు లోనయినప్పటికీ ఆ ప్రగాఢ ప్రేమికులను ఏ ఒక్కరూ విడదీయలేక పోయారు. వాళ్ల వివాహమై బదారేళ్లు గడచెనో లేదో విధి వారికి ఎదురుతిరిగింది.

కిర్క్‌పాట్రిక్ అత్యవసరముగా రాజకీయ విషయాలను గూర్చి గవర్నరు జనరల్‌తో చర్చించవడానికి 1805 లో కలకత్తాకు వెళ్లాడు. అక్కడ అతడు తీవ్ర జ్వర పీడితుడై, పరిపూర్ణ యౌవనవతి, అసమాన లావణ్యవతియైన భార్య శ్రీరున్నీసా బీగమ్‌ను ముద్దైన యిద్దరు బిడ్డలను విడచి శాశ్వతంగా కన్ను మూసాడు.

ఆంగ్ల ముస్లిం ప్రేమికుల ప్రేమ మందిరముగా, విహారస్థలముగా, ప్రణయ శృంగార సౌధముగా నిలిచి వారి రసమయ గాథను స్మరింపజేసే "రంగమహల్" ను చూస్తుంటే ఆ సౌధాంతరమున నేటికీ శ్రీరున్నీసా కమనీయ కంఠ స్వరాలు మన వీనులలో నినదిస్తున్నట్లు తోస్తుంది. ఆ ప్రేమజీవులకు జోహార్లు అర్పించే స్మృతిచిహ్నంగా "రంగమహల్" రాజిల్లు చున్నదా అనిపిస్తుంది!

స్వీకారం

అంతుపట్టని మనిషి — మురళిధర్. పుటలు 168. వెల రు. 2—00.

సంతప్తులు — ఉషశ్రీ — పుటలు: 122. వెల రు. 2—00.

చివరకు మిగిలేది — (రెండవ సంపుటం) బుచ్చిబాబు. పుటలు :215.వెల రు.2—00.

రాయభట్టు వీరరాఘవరాజకవి రచనలు (మొదటి భాగము) కొడాలి లక్ష్మీ నారాయణ ఇతిహాస పరిశోధకమాల, మోర్పర్రు, తెనాలి తాలూకా. పుటలు :80. వెల రు. 2—00

పేటిరైతాంగం

కావలసిన సమాచారం

శ్రీ గుమ్మలూరు సత్యనారాయణ

రైతాంగానికి కావలసిన సమాచారం ఏది? ఆ సమాచారాన్ని స్వయంగా రైతులే తెలుసుకుంటారా? లేక మరొకరు చెప్తూ ఉండాలా? అయితే ఎంతవరకు ఎన్నాళ్లు ఏమౌతాదులలో మున్నగునవన్నీ ప్రశ్నలే. అసలు ఒక పని చేద్దామని తీవ్రంగా ఆలోచిస్తే ఈ ప్రశ్నపరంపర వస్తుంది లేకపోతే ఏమీలేదు. కాని ఉపేక్షాభావంతో ఉండడానికి వీలులేదు కదా. అది ప్రగతికి లక్షణంకాదు.

రైతాంగ శ్రేయస్సు కొరకు ప్రభుత్వం కొన్ని శాఖలను నియమించింది—వ్యవసాయం. నీటిపారుదల, మార్కెటింగ్, సహకారం—పశుపోషణ మొదలైనవి. వీటిలో రెవిన్యూ కూడా ఉంది. విద్యుచ్ఛక్తి దాని తోడిదే. ఈ శాఖలు వాటివాటి పరిధులలో నిర్ణీత కార్యక్రమం గడిపాటకుండా పనిచేస్తూ ఉంటాయి. ఈ యా ప్రభుత్వ శాఖలలోనేమి ప్రజాహిత సంస్థలలో నేమి జరిగే పనుల లక్ష్యం రైతాంగ శ్రేయస్సే అయినపుడు వాటిమధ్య పరస్పర మైత్రీభావంతో ఆ ఏకైకలక్ష్య సాధన జరగాలి. అంటే ఒక ప్రత్యేక అవసరం కలిగినపుడు దానికి సంబంధించిన ప్రతి సంస్థలోను తగిన సర్దుబాట్లు వెంటనే అవసరంగా పాటించాలి. వాటి శిక్షణ స్మృతికి అవసరమని తోచితే తగిన సవరణలు కూడా తీసుకొని రావాలి. ఎప్పుడో కాదు సమయం దాటిపోకుండా జరగాలి.

ఇదిలావుండగా రైతాంగం పట్ల గల బాధ్యతలను కూడా విస్మరించరాదు. ప్రభుత్వయంత్రాంగంగాని ప్రజాహిత సంస్థలుగాని బహుజన శ్రేయస్సు బహుళప్రాంత అవసరాలూ దృష్టిలోనుంచుకొని వ్యవహరిస్తూ ఉంటాయి. ఏజక్కరిగురించి గాని వ్యక్తి పేర్లపు టవ రాలనుగాని గుర్తించి తగురీతిని వ్యవహరించటము జరగకపోవచ్చు. లేదా జాప్యం కావచ్చు. అంతమాత్రాన ఆయా సంస్థలు పిరియేడుల నిర్లక్ష్యంతో నున్నారనడానికి వీలు లేదు. ఏదో ఒకమూల రెండు గొట్టవుబావులున్నాయి. వాటికి విద్యుచ్ఛక్తి సరఫరాలేదని గాని ఒక మెరక ప్రాంతానికి కాలువనీటి పదుపాయం లేదనిగాని వాపోవడంలోనూ, వాదించుటలోనూ సరసతలేదు.

కనుక రైతాంగంలోనూ, వారి శ్రేయస్సు కొరకు పనిచేసే సంస్థలలోనూగల నియమావళిని అన్వయించి నడపే పరస్పర బాధ్యతాయుత ప్రవర్తన ప్రతిబింబిచాలి. వీరి అవసరాలను వారు తెలుసుకొనాలి. వారి సహాయ కార్యక్రమ నిబంధనలను పరిమితులను వీరు తెలుసుకొనాలి. ఇందులో సహాయ పడేది "సమాచారము". దీని వయనంలో బాట ఒకటే — కాని దానిపై నడచే వాహనాలు ఆటూ యిటూ కూడా నడిచినట్లు సమాచారయానము రెండువైపులా ఉండేదే.

ప్రభుత్వపరంగా ఒక ప్రత్యేక సమాచార శాఖ ఉన్నది. అంతేగాకుండా వ్యవసాయము, పశుపోషణ వాటి శాఖలలో ప్రత్యేక సమాచార విభాగాలు పనిచేస్తున్నవి. ఇవి ప్రభుత్వ శాఖలుగనుక రైతాంగ జీవనోపాధికి చెందిన పెద్ద శాఖలలో విభాగాలుగా ఉన్నవిగనుక రైతాంగం పాటించదగు విషయాలను ఏర్పి ఎంతో సహాయపడేది కదా!

కూర్చి ప్రచారం చేస్తూ ఉంటాయి. రైతాంగ—జీవనోపాధికి చెందిన ప్రభుత్వ శాఖలన్నింటికి వేర్వేరుగా ప్రచార విభాగాలు లేవు. మొత్తముగా ప్రచార కార్యక్రమం సమాచార ప్రధాన విధులు అన్నీ కూడా పౌరసంబంధ సమాచారశాఖలో చేరి ఉన్నాయి. ఈశాఖ సిబ్బంది ప్రతిసమితిలోనూ ఒకరు ప్రధానంగా ఉన్నారు. ప్రచార సాధనాలు కూడా వారివద్దనున్నవి.

ఇక రైతులపాలిట పరిస్థితి చూస్తే ఆయోమయంగా ఉంది. ఉల్లేఖక్షాకుండా ఇతర రాజకీయ వర్గనిశితము కాకుండా యథాతథంగా రైతుల వృత్తికి, జీవనానికి అడ్డుతగిలే సమస్యలను, అవసరాలను వివరించి ప్రభుత్వానికి తోటిప్రజానీకానికి తెలియచేసే యంత్రాంగము లేదు. పొరపాటున ఏ చిన్న సంస్థ అయినా ఇటువంటి పనిపూనుకుంటే వెంటనే — లేకపోతే — కొద్ది కాలంలోనే ఏదో ఒక రాజకీయ వాతావరణానికి ప్రభావానికి తలఒగ్గకపోదు. దానితో అది రాచకీయ రణరంగంలో పాత్ర ధరించి నట్టవుతున్నది.

సమాచారం రెండురకాలు (1) సామాన్యమైనది, (2) ప్రత్యేకమైనది. సాధారణంగా ప్రభుత్వపక్షంగా వచ్చే సమాచారం సామాన్యమైనది. అంటే బహుళ ప్రజానీకానికి ఉపయోగించేది. కనుక ప్రత్యేక సమాచారం కొరకు రైతాంగమే ఎక్కువశ్రద్ధవహించాలి. ఒక వూరికి నీటిసరఫరా అవసరమైతే మరొక వూరికి మురుగునీటి విడుదలనుమన్య. ఇటువంటి ఉపసమాచారాన్నో పేర్కొనవచ్చు. ప్రత్యేక సమాచారం అవసరమైన పరిస్థితి ఎక్కువుగా ఉంటే అది సామాన్య సమాచార పరిధిలో చేరిపోతుంది. కాని వ్యక్తిగతంగా లేక చిన్న చిన్న గ్రామాలలోని ప్రత్యేక పరిస్థితి దృష్ట్యా కొన్ని ప్రత్యేక సమస్యలుండుటలో ఆశ్చర్యమేమీ ఉండదు. అటువంటివి పొరుగు గ్రామస్థులకే పూర్తిగా ఒకవుడు తెలియవు. ఇక బహు బాధ్యతగల సంస్థలకు ప్రభుత్వానికి ఎక్కడ!

ఏడ్వనేర్చిన వ్యవసాయ మీడ్వగలదు
నిజము — దేనికి యేడువు? నేర్వదేల?
కోర్కెలను బిగ్గరగ జెప్పుకొనుట దక్క
సత్యవచనమ్ము హాలిక శాస్త్ర సూక్తి".

ఏడ్వనేర్చి వ్యవసాయం చేయమన్నాడు. వచ్చిన బాధను బిగ్గరగా తెలియ జేయడమే ఏడ్పు. ఇందులో ప్రయోజనం రావాలంటే ఒక నేర్పుకూడా ఉండాలి. పరిణామైన పరిస్థితుల సమాచార మందజేసే చిన్న చిన్న సంస్థలు రైతాంగంలో ఉద్భవించాలి. అది కేవలంగా వృత్తిని మెరుగు పరచడానికి తగిన సమాచార కేంద్రాలుగా ఉండాలని చేరే చెప్పనక్కరలేదు. రాజకీయాలు లేని ఇటువంటి వృత్తి సంఘాలందిచ్చే సమాచారం ప్రభుత్వానికి ఎంతో సహాయపడేది కదా!

మనలో మాట

శ్రీమతి పి. సత్యవతి

చీకటి, ఒంటరితనం, కోలాహలం, మంటలు, భయంకరమైన శబ్దాలు:— ఇల్లాంటి వన్నీ చూసి చాలామంది ఆడుసుకుంటూరు. కొంతమందికి జ్వరం కూడా వస్తుంది. కొంతమందికి గుండెదడ వస్తుంది. వంటి నిండా చెమటలు పోస్తాయి. ఒక రిద్దరికి గుండె ఆగిపోయినా పోవచ్చు. ఇంత భయం కలగడానికి కారణం ఏమిటి? పిరికితనం, ధైర్య సాహసాలు — ఈ రెండూ కూడా కొంతవరకూ వారసత్వంగా వస్తాయనేది నిజం కావచ్చు. కొంత చిన్నతనంలో లభించే శిక్షణ ద్వారా, స్నేహం ద్వారా, పరిసరాల ద్వారా వస్తాయి. అయిదారేళ్లు వచ్చే వరకూ పిల్లలకి భయం తెలీదు. పీకట్లోకి వంటరిగా వెళ్లిపోతారు. కాలే వస్తువుల్ని ముట్టుకుంటారు. నీళ్లలోకి దిగతారు కుక్కల్ని, పిల్లుల్ని పట్టుకోడానికి ప్రయత్నిస్తారు: ఇంట్లో పెంపుడు జంతువులుంటే ఎత్తుకుంటారు. ఈ మాత్రం ధైర్యం వున్న పిల్లల్ని కొందరు తల్లులు చేజేతులా పిరికివాళ్లుగా మారుస్తారు తయారు చేస్తారు.

కొందరు పిల్లలు సహజంగానే కుక్కలు, పిల్లలు, చివరికి కాకులు దగ్గరకు వచ్చినా దడుసుకుంటారు. పిల్లని చూసి, విప్పల్ని చూసి, పెద్ద పెద్ద శబ్దాలను విని, పీకటిని చూసి జడుసుకుంటారు. ఇల్లాంటి పిల్లలకి తప్పకుండా ధైర్యం చెప్పవలసిన అవసరం వుంది. సహజంగా ధైర్యవంతులైన పిల్లల్ని "ఏయ్ పీకట్లో బూచాడువ్వాడు"— అంటూ భయపెట్టడం, కుక్కలు, పిల్లలు కరుస్తాయని చెప్పడం ఎంత తెలివి తక్కువో గ్రహించరు. పీకట్లో పురుగూ, పుట్రా వుంటాయని తల్లికి భయం వుంటే వుండవచ్చు. కానీ పిల్లవాణ్ణి అల్లాగ భయపెట్టకూడదు. ఏదో కారణం చెప్పి వారించాలి. కొంతమంది పెద్దవాళ్లయిన తరువాత కూడా ఒంటరిగా ఎక్కడికీ వెళ్లలేరు. తోడు కావాలి. విందుకీ, వినోదానికీ కంపెనీ కావాలి కానీ, అత్యవసరమైన పనికి తోడు లేకపోయినా వెళ్లే ధైర్యం వుండాలి. చిన్నప్పుడు "అమ్మో! ఒక్కదానివి వెళ్లకు, తోడు తీసుకుని వెళ్లు"—అంటూ పిరికి తనం నూరిపోస్తారు. పెద్దయినాక యిదే పిరికితనాన్ని పదిమంది హేళన చేస్తారు. "నిచ్చెన ఎక్కకు పడిపోతావు?" అని చెప్పే తల్లిక్కన్న, "జాగ్రత్త! చూసి ఎక్కు"— అని చెప్పే తల్లి తెలివిగలది. కుర్రవాడు తనత నేర్చుకోడానికి వెళ్లాడని తల్లికి తెలుస్తుంది. "తనత కీపారి వెళ్లానంటే చంపేస్తాను. నీళ్లలో సుడిగుండా లుంటాయి"— అంటుంది. కానీ అది కాదు పద్ధతి. "స్విమ్మింగ్‌పూల్‌కి వెళ్లి నేర్చుకో. తనత వచ్చిన వాణ్ణి వెంట తీసుకు వెళ్లు" అని చెప్పడం పద్ధతి. సైకిల్ నేర్చుకోడం, స్కూటర్ నడపడం—ఇల్లాంటి వాటన్నింటికీ అత్యంతరాలు చెప్తూతారు యింకా కొంత మంది.

ప్రాణం చాలా విలువైంది. కాదని ఎవరూ అనరు. కానీ ఆ ప్రాణం మీద చాలా మమకారాన్ని, ప్రలోభాన్ని కలుగ చెయ్య కూడదు. పిరికివాడు జీవితంలో ఏదీ సాధించలేడు. సకాలంలో ఏ పనీ చెయ్యలేడు. ధైర్యవంతుడికి అందనిది ఏదీ లేదు. పాపాయి మంటల్ని చూసి ఏడుస్తోంది. తల్లి పాపాయిని అక్కడి నుంచి అవతలకి తీసుకుపోతుంది. కానీ పాపాయి ఎదుట కాసిని నీళ్ల మంట మీద కుమ్మరించి చూపించదు. పదేళ్ల బాలికకి సైకిల్ నేర్చుకోవాలని ఎంతో ఇష్టం. పడితే మోకాళ్లు విరుగుతా యంటుంది తల్లి. అన్నయ్య దగ్గర నేర్చుకోమని అనదు. అల్లాగే పద పోతేళ్ల రాజుకి క్రికెట్ అంటే ప్రాణం. బంతి తగిలితే కళ్లు పోతాయని తల్లికి భయం. రాజులో అసంతృప్తి. తనేం చెయ్యలేడు. ఆఖరికి క్రికెట్ అయినా నేర్చుకోలేడు. చిన్నతనంలో తల్లిదండ్రులు నేర్పే పిరికి పాఠాలు పెద్దవాళ్లయినా వదలవు.

రాత్రి పదిగంటలకి మందు కొనుక్కు రావాలంటే భయపడే పది, పదహేనేళ్ల పిల్లలుంటారు. "పీకట్లో జడుసుకోదగ్గది ఏమీ వుండదు. టార్చి లైటుతో దాన్ని చేదించవచ్చు. వెళ్లి చూడు!" అని చెప్పాలి.

కొంతమందికి దెయ్యం కథలంటే భయం. ఒంటరిగా కూర్చున్నప్పుడు కిటికీల్లో నుంచీ దయ్యాలొస్తాయని భయం. ఏదో పనిచేస్తూ వుంటే దెయ్యాల ధ్యాస వుండదు. దెయ్యాలు లేవనుకుంటే వుండవు. బజార్లో శవం వూరేగింపు రిక్షా ప్రక్క నుంచీ పోతూ వుంటుంది. "అదేమిటమ్మా?"అంటుంది పాప. "అటు చూడకమ్మా! జడుసుకుంటావు?" అంటుంది తల్లి. దాన్ని చూసి జడుసుకోవాలి కాబోలు అనుకుంటుంది పాప!

"అది శవం అమ్మా!" అంటే సరిపోదా!

"శవం అంటే ఏమిటి?" అంటుంది పాప.

అప్పుడు చెప్పాలి. చెబితే పాప జడుసుకోదు. మనుష్యులంతా ఎప్పుడో చచ్చిపోతారు. అందుకు భయపడ్డం ఏమిటి? అన్న దృక్పథం కలిగించాలి.

భయం అనిపించే వాటికి దూరంగా వుంచి భయాన్ని రెట్టింపు చేయడం కన్న, వాటికి దగ్గరగా తీసుకు వెళ్లి భయం పోగొట్టగలగడం తెలివిగల తల్లుల పని. 'బాబోయ్! మంటలు' అని అక్కడి నుంచి పారిపోయి వచ్చే వాడికంటే ఓ కడివెడు నీళ్లు దాని మీద కుమ్మరించగలవాడే సహనానికి పనరం. ఆలాంటి వాళ్లే కావాలి. పిల్లవాడు పెరిగి యువకుడైనాక తల్లో రూపుదిద్దుకున్న వ్యక్తిత్వానికి తల్లితండ్రులే బాధ్యులు. ప్రాణాపాయం జరుగకుండా కాపాడుకుంటూ ధైర్యంగా ముందుకు పోయేలాగ పిల్లలకి శిక్షణ ఇచ్చే తల్లే తెలివిగలదని చెప్పాలి.

కవితలో శిల్పం

(5 వ పేజీ తరువాయి)

కందంలోకి, సీసంలోకి, అక్కడ నుంచి ఏమత్తేభంలోకో పరుగిడవచ్చు. ఛందస్సులోని తూనైవిద్యంవల్లనే కవి ఆశించిన ఫలితాలను సాధించవచ్చును. అయినా ఇక్కడ కూడా కవులందరూ ఒకేమార్గాన్ని అవలంబించరు. పద్యశిల్పాన్నెరిగిన కవి పదానికి మారిన గతులను లయలను సృష్టిస్తాడు. నన్నయ సీసపద్యం షేక్సిపియర్, మిల్టన్‌ల పంచపాది మాదిరిగానే ఉండి ఒక పాదంలోనుంచి మరొక పాదంలోకి పరుగెడుతూ గంభీరోదాత్తముగా ఉంటుండగా శ్రీనాథుని సీసం విలక్షణమైన శ్రావ్యసుఖాన్ని కల్గిస్తూ డ్రైడెన్, పోపుల పద్యములలోని సమగ్ర చందోవిదగ తను స్ఫురింపచేస్తాయి. నన్నయ వంటి కవులు పద్యశిల్పంలో ఎంత శ్రద్ధ వహిస్తారంటే ఈ సీసాలలో కూడా నైపుణ్యాన్ని సాధించ బూనుకుంటారు. ఉదాహరణకు దుష్యంత మహారాజు చరిత్రలోని:

"శ్రవణ సుఖంబుగా — సామ గానంబులు, చదివెడు శుకముల — చదువు దగిలి
కదలక వినుచుండు — కరులును గరికర, శీతలచ్ఛాయ ద—చ్ఛీకరాంబు
కణముల చల్లనిగా —ధ్వనిపడి వాని జెంది సుఖంబున్న —సింహములును
భూసుర ప్రవరులు — భూత బలల్ దెచ్చి, పెట్టు నీవారన్న —పిండతతులు
గడగి భక్షింప నొక్కట —గలసి యాడు, చున్న యెలుకలు బిల్లులు నొండు సహజ
వైర వర్గంబులయు సహ—వాసమునుడు, నూచి మునిశక్తి కెంతయు జోద్యముంది".

అన్న పద్యాన్ని పరిచరిత్రలోని

"సహకార మత్రియు — సహకారు బున్నగ, పున్నాగ దిలక భూ—భువన తిలకు
జందన బుధపూరి — చందును బుష్పితా, శోక నుష్పాజన — శోక దమను
పకుళ కుళ్వన దీ—వకు విభీతక భయా, పేతారిపారు నలు — బ్రీతితోడ
గానరే కానల — లోన లోకోత్తరు, మని మ్రాని మ్రానికి — పరిగి యరిగి
తుడుగు పడగు శెండ —తొడ ఒడ బొక్కిన,
నిర శాంతరముల — నిలుచు బొలుచు
గిరుల దరుల యొడల — నురు గుహా గృహములు
దొంగి తొంగి చూచు దోయజాక్షి".

అనే పద్యంతో పోల్చండి. ఈ రెండుపద్యాలను ద్రౌపది సందర్భంలోని ఈ సీస పద్యపు నిండుదనంతో పోల్చండి.

"ధవళ విభూషణ — దామాను లేవనా, మలివాంగి సితపుష్ప — మాలసేత
గొని పుష్పసాయకు— కుసుమేతరంబైన, యారుగు సాయకం—బవగ జనులు
ధవళాక్షి రంగము—ధ్యంబున దనుమధ్య దా నొప్పి పాంచాల —తనయయున్న
భూసుర ప్రవరుల — పుణ్యాహ ఘోషంబు, విలసిల్లె వాక్పి—వృద్ధి తోడ
ద్రుపద పురోహి—తుండును గృత హరి, స్వరణుడై ప్రతిమాగ—ధ్యాన్ని
ముఖము సేసి వేల్య — మొనసి వివాహోప, కరణ వస్తువయము—గాచియుండె".

తర్వాతి కవులు సీసంలో చాలవర్ణన శ్రీనాథుని అనుకరించినా, అతని సంకెళ్ల నుండి విడివడాలన్న ప్రయత్నముచేసారు. ఉదాహరణకు పెద్దన సీస పద్యాలలో విరుపులు ప్రతి పద్యంలోను పాదాంతంలో రాకపోవడం గమనింపదగ్గది. శ్రీనాథుని సీసంలోని తూగును మాత్రం విడువకుండా భావాన్ని మాత్రం అక్కడక్కడ తర్వాతి పాదాలలోనికి పరుగెత్తించే యత్నం చేశాడు పెద్దన. ఉదాహరణకు "వరణ తరంగిణి .....", "కలిత ధారాపాత.....", "తతనితంబాలోగ ధవళాంశుకము ....." పద్యాలను చూడండి.

తెలుగు ఛందోరీతులలో నిజానికి సీస పద్యంలోని శిల్పాన్ని గురించి ప్రత్యేకతగా పరిశోధన చేయదగినంత విస్తృతమైన అంశం ఉంది. అలాగే వృత్తాలలో కూడా. [సశేషం]